RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 268 | పబ్లిషర్ : కొక్కు రవికుమార్ | గురువారం 13 - 8 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

### అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ఆదిలాబాద్,ఆగస్ట్12 :ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు చెందిన బియ్యం ఒక్కసారే పంపిణీ చేస్తున్నారు. దీంతో బియ్యం దళారులు కొనుగోలు చేయడానికి గ్రామాల్లో చక్కర్లు కొడుతున్నారు. మంగళవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్రం మూడు నెలలకు ఒకసారి అందిస్తుంది. గతవారం నుంచి మూడు నెలల బియ్యం పంపిణి చేస్తున్నారు. ఒక్కొక్కరికి ఆరు కిలోలు అందిస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న బియ్యం దళారులు రేషన్ దుకాణాల వెంట క్యూ కడుతున్నారు. పంపిణీ కేంద్రానికి వచ్చిన వినియోగదారునితో ధర మాట్లాడుకొని కొనుగోలు చేస్తున్నారు.

### మళ్లీ పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఆగస్ట్12: గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

## మీరు కొంచెం మారారు..
# మోదీతో ఖర్గే సరదా వ్యాఖ్య



- సుప్రియా సూలే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో అరుదైన దృశ్యం - ప్రధాని మోదీ, కాంగ్రెస్ నేతల మధ్య సరదా సంభాషణ
- రాజకీయాలకు అతీతంగా నేతల మధ్య కనిపించిన స్నేహపూర్వక వాతావరణం

**ముంబై,ఆగస్టు,12:**
రాజకీయాల్లో నిత్యం విమర్శలు, ప్రతివిమర్శలతో తలపడే అగ్ర నేతలు, ఒకే వేదికపై ఆత్మీయంగా పలకరించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ,కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,ఎంపీ రాహుల్ గాంధీల మధ్య చోటుచేసుకున్న ఓసరదా సంభాషణకు సం బంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగామారింది. ఎన్సీపీ(ఎస్పీ)ఎంపీ సుప్రియా సూలే కుమార్తె రేవతి సూలే వివాహ రిసెప్షన్ ఇటీవల ఢిల్లీలో ఘనంగా జరిగింది. శరద్ పవార్ నివాసంలో నిర్వహించిన ఈ వేడుకకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగాఆయన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కరచాలనం చేయడంతో పాటు, ప్రియాంక గాంధీని "ఎలా ఉన్నారు?" అనిఆత్మీయంగా పలకరించారు. "నేను బాగున్నానుసర్, మీరు ఎలా ఉన్నారు"అని ప్రియాంక గాంధీఅడగడంతో, నేను ఎప్పటిలాగే ఉన్నానుఅని ప్రధాని మోదీ అన్నారు. ఆసమయంలో అక్కడే ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడుమల్లికార్జున ఖర్గే జోక్యంచేసుకుంటూ, ప్రధాని మోదీని ఉద్దేశించి "ఆప్‌థోడాసాబదల్ గయే హో"(మీరు మునుపటి కంటే కొంచెం మారారు) అని చిరునవ్వుతో వ్యాఖ్యానించారు. దీనికి మోదీ ఆశ్చర్యపోతూ"అవునా?"అని బదులిచ్చి, ఖర్గేభుజంపై చేయి వేసి నవ్వారు. వీరి మధ్య జరిగిన ఈఆసక్తికర సంభాషణను చూసి రాహుల్ గాంధీ కూడా నవ్వడం వీడియోలోకనిపిస్తోంది. సుప్రియా సూలేకుమార్తె రేవతి, నాగ్‌పూర్‌కు చెందిన పారిశ్రామికవేత్త సారాంగ్ లఖానీల వివాహం ఈ ఏడాది జూన్‌లో ముంబైలో జరిగింది. తాజాగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఈ రిసెప్షన్‌కు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సోనియా గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గంజాయి వినియోగం..
# ఈగల్ దాడుల్లో 17 మంది విద్యార్థులకు పాజిటివ్

**హెచ్‌సీయూలో గంజాయి వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో దాడులు**
**తనిఖీల్లో 17 మంది విద్యార్థులకు పాజిటివ్ - గ్రాము గంజాయి రూ.500కు విక్రయిస్తున్న పెడ్లర్లు**

**హైదరాబాద్,ఆగస్టు,12:**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై తెలంగాణ 'ఈగల్' టీమ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించారు. క్యాంపస్ లోపల గంజాయి వినియోగిస్తున్నారనే పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు, అనుమానితులైన పలువురు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో డ్రగ్స్‌పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏకంగా 17 మంది విద్యార్థులకు గంజాయి పాజిటివ్‌గా నిర్ధారణ కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ తనిఖీల క్రమంలో వర్సిటీలో అక్రమంగా మత్తుపదార్థాలు సరఫరా చేస్తున్న ఒక ప్రధాన డ్రగ్ పెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసోంరాష్ట్రం నుంచి గంజాయిని అక్రమంగా తీసుకువచ్చి, యూనివర్సిటీ విద్యార్థులకు గ్రాము రూ.500 చొప్పున విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో నిందితుడు అంగీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసు యంత్రాంగం, ఈగల్ టీమ్ తదుపరి విచారణను వేగవంతం చేశాయి.




# 'వయసుకొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ఆస్తి కాదు'..

## బాంబే హైకోర్టు సంచలన తీర్పు

**ఇష్టమైన వ్యక్తితో జీవించేందుకు మేజర్లకు పూర్తి స్వేచ్ఛ ఉందని స్పష్టీకరణ**
**కూతురి కస్టడీ కోరుతూ తల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం**
**అక్రమ నిర్బంధం రుజువైతేనే హెబియస్ కార్పస్ చెల్లుబాటు అవుతుందని వెల్లడి**



**ముంబయి,ఆగస్టు,12:**
వయసుకొచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ఆస్తి కాదని, వారు తమ జీవితంపై నిర్ణయం తీసుకునేందుకు పూర్తి స్వేచ్ఛఉన్న స్వతంత్రులని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు నచ్చిన వ్యక్తితో జీవించేందుకు వెళ్లినకుమార్తెను తమకు అప్పగించాలంటూ ఓతల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. మేజర్ అయిన యువతితన జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కోర్టు సమర్థించింది. నాగ్‌పూర్‌కుచెందిన ఓ యువతి 17ఏళ్ల వయసులో ట్యూషన్‌కు అనిచెప్పి ఇంటి నుంచి వెళ్లి,ఓయువకుడితో కలిసి వెళ్లిపోయింది. పోలీసులు ఆమెనుగుర్తించి తల్లికి అప్పగించారు. కొన్నాళ్ల తర్వాత ఆమె మళ్లీ ఇంటి నుంచి వెళ్లి పోవడంతో తనకుమార్తెను ఆయువకుడు అక్రమంగా నిర్బంధించాడంటూతల్లి హైకోర్టులో హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. విచారణ సందర్భంగా కోర్టునేరుగాఆయువతితో మాట్లాడింది. తానుతనఇష్టప్రకారమే ఆ యువకుడితో కలిసి ఉంటున్నానని,అతనితోనే జీవించాలనుకుంటున్నానని ఆమెస్పష్టం చేసింది. ప్రస్తుతం ఆమెమేజర్ అని నిర్ధారించుకున్న న్యాయస్థానం,ఆమె నిర్ణయాన్ని గౌరవించాలని తెలిపింది.అక్రమ నిర్బంధం రుజువుకాని పక్షంలో హెబియస్ కార్పస్ పిటిషన్ చెల్లదని స్పష్టం చేస్తూ తల్లి పిటిషన్‌ను నాగ్‌పూర్ ధర్మాసనం కొట్టివేసింది.

## తెలంగాణ ఓటర్ల జాబితా సవరణలో కీలక పరిణామం
# ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ చెల్లదన్న ఎన్నికల సంఘం

**హైదరాబాద్,ఆగస్టు,12:**
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా, 'ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్'ను గుర్తింపు పత్రంగా అంగీకరించబోమని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది. ఈ సర్టిఫికెట్ల జారీపై గత కొంతకాలంగా నెలకొన్న గందరగోళానికి ఈసీఐ తాజా ప్రకటనతో తెరపడింది. రేషన్ కార్డు(ఆహార భద్రత కార్డు) డేటా ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న ఈ సర్టిఫికెట్, రేషన్ కార్డుతో సమానమని ఎన్నికల సంఘం తన వివరణలో పేర్కొంది. ఓటర్ల పరిశీలన ప్రక్రియలో రేషన్ కార్డును ధ్రువీకరణ పత్రంగా పరిగణించనందున, ఈసర్టిఫికెట్‌ను కూడా అంగీకరించలేమని తేల్చిచెప్పింది. మీసేవ కేంద్రాల ద్వారా ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లను జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జులై 25న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కుటుంబ యజమాని, సభ్యుల పేర్లు, వయసు, చిరునామా, ఆధార్ వివరాలతో కూడిన ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌ను ఓటర్ల జాబితా సవరణలో ఉపయోగించుకోవచ్చని తొలుత ప్రచారం జరిగింది.




## బకాయిలు చెల్లించని రైస్ మిల్లర్లకు
# సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్..

**- డిఫాల్ట్ మిల్లులను స్వాధీనం చేసుకోవాలని ఆదేశం**
**- మిల్లింగ్ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించే యోచన**
**- 5 నియోజకవర్గాల్లో భారీ గోడౌన్ల పైలట్ ప్రాజెక్ట్**



**హైదరాబాద్,ఆగస్టు 12:**తెలంగాణలో రైస్ మిల్లర్ల గోల్‌మాల్ వ్యవహారాలు , పెండింగ్ బకాయిలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయాలని చూస్తే ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో పౌర సరఫరాల శాఖపై గురువారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఛైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉద్దేశపూర్వకంగా డీఫాల్ట్ అయి ప్రభుత్వ బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అలా స్వాధీనం చేసుకున్న మిల్లులను, అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు (మహిళా సంఘాలకు) అప్పగించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు కీలక సూచన చేశారు. మిల్లర్ల నుండి బకాయిల వసూలే ప్రధాన లక్ష్యంగా పక్కా విధానాన్ని (పాలసీ) రూపొందించాలని, దీనిపై త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీలో చర్చించి ఆమోదిస్తామని స్పష్టం చేశారు. ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి, ప్రాథమికంగా 5 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాల ద్వారా 50 నుంచి 100 ఎకరాల విస్తీర్ణంలో భారీ గోడౌన్ల నిర్మాణాన్ని చేపడతారు. ఈ గోడౌన్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గోడౌన్లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంతో పాటు, పర్యవేక్షించేందుకు ప్రతీ జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించాలని నిర్ణయించారు.

## జీఆర్ఎంబీ ఎజెండాను ఉపసంహరించుకోవాలి
## 18న ఆ కార్యాలయం ముట్టడి : మాజీమంత్రి హరీశ్‌రావు




**హైదరాబాద్,ఆగస్టు 12:**సీఎం రేవంత్ రెడ్డిని... బీఆర్ఎస్ నిలదీస్తే తప్పు సోయి రాదా? అని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు వీలుగా ఏపీ ప్రభుత్వం జీఆర్ఎంబీ ఎజెండాలో అంశాలను చేర్చిచే ఇంతకాలం ఎందుకు నోరు మెదపలేదని ఆయన ప్రశ్నించారు. ఎజెండాను ఉపసంహరించుకోకుండా ఈనెల 18న హైదరాబాద్‌లో సమావేశాన్ని నిర్వహిస్తే జీఆర్ఎంబీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణకు చెందిన ఏడు ప్రాజెక్టులను నిలుపుదల చేయాలని ఏపీ ప్రతిపాదిస్తే తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. జీఆర్ఎంబీని ఎందుకు నిలదీయలేదనీ, ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని తెలిపారు. లేఖలతో పనులు కావనీ, తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టిన అంశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవి ఎజెండా నుంచి తొలగించే వరకు తెలంగాణ ప్రభుత్వం పట్టుబట్టాలని కోరారు. అవసరమైతే ఆ అంశాలు వెనక్కి తీసుకోకపోతే జీఆర్ఎంబీ సమావేశానికి హాజరు కాబోమని కరాఖండిగా తేల్చి చెప్పాలని సూచించారు. రాజకీయ అవసరాల కోసం సమావేశానికి వెళ్లి అక్కడ తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ పెట్టిన అభ్యంతరాలకు బలం చేకూర్చేలా వ్యవహరిస్తే మాత్రం బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేంద్రం చేతిలో ఉన్న జీఆర్ఎంబీని చంద్రబాబు, రేవంత్ కలిసి తెలంగాణకు చేస్తున్న జల ద్రోహాన్ని అడ్డుకుంటామని తెలిపారు.

## కార్పొరేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు
# హెల్త్ కార్డు వర్తింపు చేయాలి

**టీయూడబ్ల్యూజె హెచ్-143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్**



**నిజామాబాద్ ఆగస్ట్ 12:(ప్రజా గళం ప్రతినిధి)**
ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే జర్నలిస్ట్ లకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయం కల్పించాలని టీయూడబ్ల్యూజె హెచ్-143 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో జిల్లా టీయూడబ్ల్యూజె హెచ్-143 ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక భూమిక పోషించిందన్నారు. జర్నలిస్ట్ లకు రూ. 47 కోట్లతో వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేశామని, ఆలాగే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం డెస్క్ జర్నలిస్ట్ లకు సపరేట్ అక్రిడేషన్ కార్డులు ఇస్తానని జీవో తీసుకురావడంతో వ్యతిరేకించినట్లు చెప్పారు. చిన్న పత్రికలకు అక్రిడేషన్ మెలుకలు పెడితే వీటి కోసం పోరాటం చేయడంతో ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందన్నారు. ప్రధానంగా జర్నలిస్ట్ లకు ఇండ్లస్థలాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇందులో జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ గా రజినీష్, గౌరవ అధ్యక్షులుగా పప్పుఖాన్ తోపాటు 10 మందితో కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమణ, బాలా అర్జున్ గౌడ్, యోగన్న, కోయల్ కార్ రామ్ దయానంద్, వాగ్మా రే సుభాష్ భూపతి, ఆనంద్ పాల్, నగేష్ గౌడ్ టీయూడబ్ల్యూజే జిల్లా ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.



## సంపాదకీయం

# అమెరికాను మించి ఇజ్రాయెల్..!

భారత ప్రధాని నరేంద్రమోదీ రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్ వెళ్లారు. ఈ పర్యటన భారత్‌కు అతి కీలకమైనదిగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత్?ఇజ్రాయెల్ సంబంధాలు కేవలం ఆధునిక ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాదు.. దశాబ్దాలుగా రహస్య సహకారంతో ముడిపడి ఉన్నాయి. ఈ దౌత్య బంధం రక్షణ, సాంకేతికతల్లో కీలక పాత్ర పోషిస్తోంది.దౌత్య సంబంధాలు లేనప్పటికీ ఇజ్రాయెల్ 1971లో భారత్‌కు ఆయుధాలు, శిక్షణ అందించి అమెరికా ఒత్తిళ్లను ఎదిరించింది. ఈ రహస్య చర్య భారత విజయానికి ముఖ్య కారణమైంది. ఇది రెండు దేశాల మధ్య విశ్వాసానికి మొదటి గుర్తింపు.ఇక 1980లో పాకిస్తాన్ అణు కార్యక్రమాన్ని ఆపేందుకు ఇజ్రాయెల్ ధ్వంసా అధికారం సిఫార్సు చేసింది. ఈ ప్రతిపాదన భారత భద్రతా ఆందోళనలను పరిష్కరించే స్ఫూర్తిని చూపింది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు రెండు దేశాలను వ్యూహాత్మకంగా దగ్గర చేశాయి. ఇరు దేశాల బంధాన్ని బలోపేతం చేశాయి.ఇక ఇటీవల ఆపరేషన్ సిందూర్‌కు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ఇచ్చింది. పాకిస్తాన్‌కు టర్కీ డ్రోన్లు అందించింది. వాటితో భారత్‌పై పాకిస్తాన దాడికి యత్నించింది. అదే సమయంలో ఇజ్రాయెల్ భారత్ యాంటీ డ్రోన్ టెక్నాలజీ అందించింది. దీంతో భారత సైన్య పాకిస్తాన్ డ్రోన్లను సమర్థవంతంగా తిప్పికొట్టింది. నెతన్యాహు గతంలో ఐక్యరాజ్యసమితిలో వాషింగ్టన్ కంటే ఢిల్లీనే ఎక్కువగా నమ్ముతామని చెప్పారు. రక్షణ, వ్యవసాయం, అఐ రంగాల్లో సహకారం ఇప్పుడు అభివృద్ధి చెందుతోంది.ఈ చరిత్రాత్మక సంఘటనలు రెండు దేశాల సంబంధాన్ని విశ్వాసంతో బలపరుస్తున్నాయి. భవిష్యత్తులో సైబర్ భద్రత, డ్రోన్ సాంకేతికతల్లో మరిన్ని భాగస్వామ్యాలు ఆశిస్తున్నాయి. ఇది భారత్ మధ్యప్రాచ్య వ్యూహంలో కీలకమవుతుంది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమెన్ నెతన్యాహు భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి కలిశారు. ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక ఎయిర్‌పోర్టులో నెతన్యాహు భార్య కాషాయ రంగు దుస్తులు ధరించి వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో మోదీ పర్యటనపై ఒకవైపు సానుకూల విశ్లేషణలు వస్తుండగా కొందరు ఈ పర్యటనతో భారత్‌కన్నా ఎక్కువగా నెతన్యాహుకే లబ్ధి కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. మోదీ పర్యటన వెనుక రాజకీయ లక్ష్యాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు.గతంలో భారత్ ? ఇజ్రాయెల్ మధ్య సంత్సంబంధాలు ఉండేవి కావు. పాలస్తీనాపై వ్యతిరేకత కారణంగా భారత్ ఇజ్రాయెల్‌ను దూరంగా ఉంచింది. అయితే పీవీ నర్సింహారావు పాలనలో దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. బీజేపీ, సంఘ్ పరివార్ మొదటి నుంచి ఇజ్రాయెల్ అనుకూలంగా ఉ నానయి. ఇజ్రాయెల్ ముస్లిం దేశాలకు వ్యతిరేకంగా యుద్ధాలు చేస్తుంది. అందుకే బీజేపీ, సంఘ్ ఇష్టపడతాయి.మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ, సాంకేతికతల్లో భారత్?ఇజ్రాయెల్ బంధం బలపడింది. తాజా పర్యటనలో ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగం చారిత్రకం. అయితే, విపక్షం ప్రభుత్వ వ్యతిరేకతతో బహిష్కరణ ప్రకటించింది.నెతన్యాహు బలహీన స్థితిలో ఉన్నారు. ఎన్నికలు జరిగితే ఓటమి అవకాశం ఎక్కువ. అవినీతి ఆరోపణలు, జుడీషియల్ సంస్కరణలపై ప్రతిపక్షుల వ్యతిరేకత, హమాస్ దాడి ముందు పదవి కోల్పోయే పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా వందకు పైగా దేశాలు వ్యతిరేకులు, సౌత్ ఆఫ్రికా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు నుంచి అరెస్ట్ వారెంట్ కోరిందినెతన్యాహు మోదీ ఆహ్వానంతో తన ఇమేజ్‌ను మెరుగుపరచుకోవాలని భావించారు. భారత్ ప్రధాని సందర్శన ఆయనకు దేశీయ, అంతర్జాతీయ గౌరవాన్ని పెంచుతుంది. ఈ ప్రాంతంలో చర్చలు ? శాంతియుత పరిష్కారాలకు భారతదేశం నిరంతర మద్దతు తెలుపుతుందని, ఉద్రిక్తతలను తగ్గించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రధాన మంత్రి మోదీ వెల్లడించారు. శాంతికి మార్గంగా గాజా శాంతి ప్రణాళికను ఆయన ప్రత్యేకంగా స్వాగతించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి భారత్ పూర్తిగా మద్దతు ఇస్తుందని, మానవాళి ఎప్పుడూ సంఘర్షణ బాధితురాలిగా మారకూడదని పేర్కొన్నారు. ఉమ్మడి మీడియా సమావేశంలో, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రధాన మంత్రి మోదీ పర్యటనను అద్భుతమైనదిగా, అసాధారణంగా అభివర్ణించారు. తక్కువ వ్యవధి ఉన్నప్పటికీ, ఇది చాలా హృదయాన్ని కదిలించేదన్నారు.అంతకుముందు రోజు పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం భావోద్వేగ ప్రభావాన్ని ఆయన ప్రశంసించారు. అది ఇజ్రాయెల్‌లోని ప్రతి ఒక్కరి కళ్ళలో కన్నీళ్లు తెప్పించలేదని అన్నారు. కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నెతన్యాహు ఇజ్రాయెల్ భారతదేశం అచంచలమైన స్నేహానికి ఎంతో రుణపడి ఉందని అన్నారు. రెండు దేశాల మధ్య వ్యక్తిగత సంబంధాలను ప్రతిబింబిస్తూ, వారి వివాహానికి ముందు టెల్ అవీవ్‌లోని ఒక భారతీయ రెస్టారెంట్‌లో తన భార్య సారాతో అద్భుతమైన భోజనాన్ని ఆస్వాదించడం గురించి వ్యక్తిగత కథను పంచుకున్నారు.రెండు దేశాల మధ్య ప్రతిభావంతులు, ఆలోచనలు, భావాలు సమావేశమయ్యే అవకాశాలను ఇజ్రాయెల్ నాయకుడు నెతన్యాహు ప్రస్తావించారు. సమావేశం నిర్వహించే ప్రణాళికలను ఆయన ప్రకటించారు. మరిన్ని చర్చలకు ప్రముఖ మంత్రులను ఆహ్వానించే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అయితే, ఇరాన్‌పై అమెరికా దాడి సందర్భంలో ఇజ్రాయెల్ మద్దతు, గల్ఫ్ దేశాల ఒత్తిళ్లు భారత్‌ను కష్ట పరిస్థితిలో ఉంచవచ్చు.మోదీ పర్యటన భారత్ మధ్యప్రాచ్య వ్యూహాన్ని ప్రభావితం చేస్తుంది. ఇరాన్ వ్యతిరేక చర్యలకు మద్దతుగా కనిపించడం దీర్ఘకాలంలో దక్షిణ ఆసియా సంబం ధాలను దెబ్బతీస్తుంది. రెండు దేశాల సహకారం లాభదాయకమైనా, భౌగోళిక రాజకీయాలు జాగ్రత్తలు పాటించాలి.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# డిజిటల్ ఇండియా చట్టం...




ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు.సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. "పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి" అని స్పష్టం చేశారు.చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల 'ఏజ్ వెరిఫికేషన్' ప్రక్రియ మరింత కఠినతరం కానుంది. అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్ మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత 'డిజిటల్ ఇండియా చట్టం' లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది.మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్రం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి.అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు – డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది . ఈ రెండు చట్టాలు ఒకదానికొకటి కలిసి పనిచేస్తాయి, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు భారతదేశంలో వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది.2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో ''ఇంటర్నెట్'' గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి. సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేసే లేదా ఆన్‌లైన్ సేవలను అందించే ఏదైనా కంపెనీ లేదా ప్లాట్‌ఫామ్‌ను మధ్యవర్తులు అంటారు. ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను "స్వచ్ఛమైన మధ్యవర్తులు"గా వర్గీకరించారు మరియు కలిసి సమూహం చేశారు.మూడవ పక్షాల నుండి ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం లేదా ఇతర కంటెంట్ ఉల్లంఘనలకు సంబంధించి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" రోగనిరోధక శక్తిని తొలగించడంగతంలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" చట్టపరమైన రోగనిరోధక శక్తి ఇవ్వబడింది, వారి సంబంధిత ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మూడవ పక్ష కంటెంట్‌పై వారికి ఎటువంటి నియంత్రణ లేనందున వాటిని సమర్థవంతంగా రక్షించింది. అయితే, మధ్యవర్తులకు రోగనిరోధక శక్తి ఇవ్వబడినందున, వారికి మూడవ పక్ష కంటెంట్ యొక్క నియంత్రణ లేదు, ఇది తరచుగా వాస్తవ తనిఖీ లేకపోవడం మరియు కంటెంట్ ఉల్లంఘనలను తొలగించకపోవడానికి దారితీస్తుంది.డిజిటల్ ఇండియా చట్టం ప్రకారం, ప్రతి మధ్యవర్తి వర్గం కొత్త నిబంధనలకు లోబడి ఉంటుంది,డిజిటల్ ఇండియా చట్టం కింద సైబర్ బెదిరింపు, వంచన, గుర్తింపు దొంగతనం , మోసం, డాక్సింగ్ మరియు హానికరమైన అనధికార వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి కొత్త రకాల సైబర్ నేరాలను కొత్త క్రిమినల్ నేరాలుగా వర్గీకరించాలని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ యోచిస్తోంది . గతంలో, ఈ నేరాలకు జరిమానాలు విధించేవారు మరియు ఐటీ చట్టం ద్వారా నేరంగా పరిగణించబడలేదు.డిజిటల్ స్థలం (బిగ్ టెక్) యొక్క గుత్తాధిపత్యాన్ని తొలగించడంమరియు స్థానిక స్టార్టప్‌ల నుండి న్యాయమైన పోటీని మరియు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అనుమతించడం.పెద్ద యాడ్‌టెక్ కంపెనీలను నియంత్రించే ఇలాంటి సందర్భంలో, డిజిటల్ ఇండియాప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోట్లాది మంది భారతీయ విద్యార్థులు, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మాత్రం ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని స్వాగతిస్తున్నారు.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్

కరీంనగర్, : రామగుండంలో రైలు ఎక్కి మేడారంలో మొక్కులు చెల్లించుకొని, ఆ తర్వాత భద్రాచలంలో రైలు దిగి రాముణ్ని దర్శించుకుంటే..? భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) స్టేషన్లో రైలు ఎక్కి విశాఖపట్నంలో దిగి బీచ్‌లో ఎంజాయ్ చేసి.. మళ్లీ భద్రాచలం రోడ్ మీదుగానే రామగుండం వెళ్లిపోతే..? ఊహ భలే ఉంది కదా. కొత్తగా ఏర్పాటు కానున్న రామగుండం-మణుగూరు రైల్వే లైన్‌తోపాటు.. ఇప్పటికే రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన భద్రాచలం రోడ్-కొవ్వూరు రైల్వే లైన్ ఏర్పాటయితే ఈ కల త్వరలోనే సాకారం కానుంది.తెలంగాణలో మరో కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, పారిశ్రామిక కేంద్రాలను కలుపుతూ కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. మణుగూరు-రామగుండం కొత్త రైలు మార్గాన్ని ఐదేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.5818.45 కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టును పబ్లిక్-ప్రయివేట్ భాగస్వామ్యంలో పూర్తి చేయనున్నారు. 207.8 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మణుగూరు-రామగుండం మధ్య 90 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ప్రస్తుతం మణుగూరు నుంచి రామగుండం వెళ్లడానికి భద్రాచలం రోడ్, కాజీపేట మీదుగా చుట్టూ తిరుగుతూ ప్రయాణించాల్సి వస్తోంది.కొత్త రైల్వే అందుబాటులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గిరిజనుల అతిపెద్ద జాతర జరిగే మేడారం ప్రాంతానికి రైలులో వెళ్లొచ్చు. మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, గోపాలరావుపేట మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రైలు మార్గం న్యూఢిల్లీ-చెన్నై మార్గంలోని విజయవాడ-నాగ్‌పూర్ సెక్షన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.ప్రజా రవాణాతోపాటు బొగ్గు, ఎరువులు, ఆహార ధాన్యాలు, ఖనిజాల ఎగుమతులకు ఈ రైల్వే మార్గం కీలకం కానుంది. పెద్దపల్లి, ములుగు జిల్లా ప్రజలు మేడారం, భద్రాచలం లాంటి ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలకు తక్కువ ఖర్చుతో, సౌకర్యవంతంగా వెళ్లడానికి వీలవుతుంది.ఏడాదిలోగా భూసేకరణ చేపట్టాలని.. మరో నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. భూసేకరణ, అనుమతులు, డీపీఆర్ రూపకల్పన లాంటి పనులను రైల్వే శాఖ చూసుకుంటుంది. రైలు మార్గం నిర్మాణం, నిధుల సమీకరణతోపాటు 45 ఏళ్లపాటు ఈ రైలు మార్గ నిర్వహణ బాధ్యతను ప్రయివేట్ సంస్థకు అప్పగిస్తారు. రైల్వే శాఖ పీపీపీ మోడల్‌కు సంబంధించి ప్రతిపాదనలను రూపొందించిన తర్వాత టెండర్లను ప్రారంభిస్తారు. ఈ కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే.. మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడం సులభం అవుతుంది. ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి భద్రాచలం-పాండురంగాపురం వరకు 186 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదంతెలిపిన సంగతి తెలిసిందే. ఈ లైన్‌కు సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తయ్యింది. అలాగే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), డోర్నకల్ స్టేషన్ల మధ్య డబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. దీంతోపాటు భద్రాచలం రోడ్ నుంచి ఆంధ్రాలోని కొవ్వూరు వరకు రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే తెలంగాణలోని సత్తుపల్లి వరకు 56 కిలోమీటర్ల మేర రైల్వే లైన్ ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని బొగ్గు రవాణా కోసం ఉ పయోగిస్తున్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వే లైన్ కోసం డీపీఆర్ సిద్ధమైంది. భద్రాచలం రోడ్-కొవ్వూరు లైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.మరో 5-10 ఏళ్లలో ఈ మూడు రైల్వే మార్గాలు పూర్తయితే.. భద్రాచలం రోడ్ మీదుగా విశాఖ నుంచి రామగుండం, హైదరాబాద్ లాంటి నగరాలకు రైళ్లను నడపొచ్చు. గోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు.. ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలకు, ఒడిశాలోని గిరిజన ప్రాంతాలకు భద్రాద్రి జిల్లాలోని రైల్వే స్టేషన్లు జంక్షన్‌లా మారతాయి.రామ గుండం రైల్వే స్టేషన్‌కు ఉత్తర భారతదేశంలోని న్యూఢిల్లీ, ఆగ్రా, లక్నో, వారణాసి, గ్వాలియర్, నాగ్‌పూర్, ముంబై లాంటి కీలక నగరాలతోపాటు.. సౌతిండియాలోని చెన్నై, బెంగళూరు, తిరువనంతపురం లాంటి కీలక నగరాలతో రైల్వే పరంగా అనుసంధానం ఉంది. ఈ కొత్త రైల్వే మార్గం అందుబాటులోకి వస్తే రామగుండం నుంచి విశాఖపట్నం, రాజమండ్రి లాంటి నగరాలకు దూరం తగ్గడంతోపాటు కనెక్టివిటీ మెరుగవుతుంది.

# భారత ప్రామాణిక కాలమానం అమలు

1906 నుండి భారతదేశంలో ఏకైక ప్రామాణిక సమయం అమలు కావడం ప్రారంభం అయింది. భారత దేశంలో అమలులో ఉన్న భిన్నాంశ కాలమానాన్ని ఖగోళకారుడు జాన్ గోల్డింగ్‌హామ్ స్థాపించాడని భావిస్తారు. భారత ప్రామాణిక కాలమానం భారతదేశ మంతటా పాటించే సమయం. ఇది గ్రీన్‌విచ్ సమయానికి ఐదున్నర గంటలు ముందు ఉంటుంది. బ్రిటీషు నావికుడు-ఖగోళకారుడు మైఖెల్ టాపింగ్ కృషి ఫలితంగా 1792లో, బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ అప్పటి మద్రాసులో మద్రాసు అబ్జర్వేటరీని ప్రారంభిం చింది. 1802లో భారత దేశంలో ఈస్టిండియా కంపెనీ అధికారిక ఖగోళ కారునిగా నియమితుడైన జాన్ గోల్డింగ్‌హామ్, గ్రీన్‌విచ్ ప్రామాణిక సమయానికి ఐదున్నర గంటలు ముందున్న మద్రాసు రేఖాంశంను స్థానిక ప్రామాణిక సమయంగా స్థిర పరిచాడు. దీనితో ప్రస్తుతము ఉపయోగిస్తున్న ప్రమాణిక సమయానికి అది ప్రాతిపదిక అయింది. అప్పటి వరకు ప్రామాణికంగా ఉపయోగిస్తున్న సమయంలో రోజు సూర్యోదయంతో ప్రారంభ మయ్యేది. అయితే కొత్త పద్ధతిలో రోజు అర్ధరాత్రి ప్రారంభ మవుతుంది. బొంబాయి నౌకాశ్రయములో నౌకా కార్యకలపాలకు సమయ పాలనా మద్దతును 1862లో స్థాపించబడిన కొలాబా అబ్జర్వేటరీ అందించేది. చరిత్రలో మొట్టమొదటగా ప్రామాణిక సమయం వివరణ భారతదేశంలో 4వ శతాబ్దపు భారతీయ ఖగోళశాస్త్ర ఆధారిత సూర్య సిద్ధాంతంలో ఇవ్వబడింది. దీనిలో భూమి గుండ్రంగా ఉందని ప్రతిపాదిస్తూ, ప్రైమ్ మెరీడియన్ లేదా "జీరో డిగ్రీల రేఖాంశం" అవంతీ నగరం ( ఉజ్జయినికి (23ళీ10ః58?చీ 75ళీ46ః38జు / ?23.18278ళీచీ 75.77722ళీ), పూర్వపు పేరు) , రోహితక ( కురుక్షేత్ర యుద్ధభూమి దగ్గరలోని నగరం రోహ్‌తక్) (28ళీ54ః చీ 76ళీ38ఃజు/ ?28.900ళీచీ 76.633ళీజు) గుండా వెళుతుందని నిర్వచించ బడింది. రోహితక, అవంతి నగరాలు (భూమధ్యరేఖ, 76ళీ తూ) , దేవతల ఆవాసమైన కైలాస పర్వతం (ఉత్తర ధృవం) గుండా వెళుతున్న సరళ రేఖపై ఉ న్నాయి.సాధారణ ఉపయోగములో ఉన్న సమయమే గణించగల సమయము. ప్రాణంతో (ఒక శ్వాసకు పట్టే సమయం) ప్రారంభమై, ఆరు ప్రాణాలు ఒక విఘటిక లేదా పలం, 60 విఘటికలు ఒక ఘటిక, 60 ఘటికలు ఒక నక్షత్ర అహోరాత్రి, లేదా ఒక ఖగోళ దినంగా గణిస్తారు. ఒక నక్షత్ర మాసం లేదా ఖగోళ మాసంలో 30 అహోరాత్రులు లేదా రోజులు ఉంటాయి. ఒక రోజుకు 24 గంటలుగా పరిగణిస్తే, ఈ కాలమానంలోని అత్యంత చిన్న కొలత, ప్రాణం, లేదా ఒక ఉచ్ఛ్వాసనిశ్వాసం నాలుగు సెకన్లకు సమాన మవుతుంది. ఇది ఆధునిక వైద్యశాస్త్ర పరిశోధనలు సాధారణ ఉచ్ఛ్వాసనిశ్వాస పౌనపున్యంగా భావించే నిమిషానికి 15 శ్వాసలకు సరిపోతుంది. సూర్య సిద్ధాంతం, స్థానిక సమయము నుండి ఉ జ్జయినీ ప్రామాణిక సమయాన్ని గణించే పద్ధతిని కూడా వివరించింది. భారతీయ కాలమానం చాలా ముందే ఈ ప్రగతిని సాధించినప్పటికీ, ప్రామాణిక సమయం, ఖగోళ శాస్త్రంలో తప్ప వేరెక్కడా విరివిగా ఉ పయోగించ బడలేదు.భారతదేశాన్ని పరిపాలించిన రాజులు, తమ సామ్రాజ్యాలలో, చాలా వరకు భారతీయ పంచాంగం సహాయముతో గణించిన స్థానిక సమయాన్నే పాటించారు.పూర్వపు భారతీయ ఖగోళ శాస్త్రజ్ఞులు ఉపయోగించే రోజు ఉజ్జయిని లోని ప్రైమ్ మెరీడియన్ వద్ద సూర్యుడు ఉదయించ డముతో ప్రారంభ మవుతుంది. అలా ప్రారంభ మయిన రోజుచిన్న చిన్న సమయ ఖండాలుగా విభజించ బడినది. 1884లో, వాషింగ్టన్, డి.సిలో జరిగిన అంతర్జాతీయ మెరిడియన్ సమావేశం ప్రపంచమంతటా ప్రామాణిక కాలమండలాలను వ్యవస్థీకరించింది. ఆ సమావేశంలో భారతదేశంలో రెండు కాల మండలాలు ఉండాలని నిర్ణయిం చింది. కలకత్తా తూర్పు 90 డిగ్రీల రేఖాంశంను, బొంబాయి తూర్పు 75డిగ్రీల రేఖాంశం ఉపయోగించేది. కలకత్తా సమయం గ్రీన్విచ్ కంటే 5 గంటల 30 నిమిషాల 21 సెకన్లు, బొంబాయి సమయం గ్రీన్విచ్ కంటే 4 గంటల 51 నిమిషాలు ముందు ఉండేట్టు నిర్ణయమైంది. 1880ల చివరికల్లా, చాలామటుకు రైల్వే కంపెనీలు రెండు కాలమండలాలకు మధ్యేమార్గంగా రైల్వే సమయంగా పేరొందిన మద్రాసు సమయంను ఉపయోగించడం ప్రారంభించాయి. అండమాన్ నికోబార్ దీవులు రాజధాని అయిన పోర్ట్ బ్లెయిర్ లో పోర్ట్ బ్లెయిర్ మీన్ టైం అనే మరొక ప్రత్యేక కాలమండలం స్థాపించ బడింది.

# ఆరోగ్యకరమైన జీవితం కోసం పాటుపడదాం

**- ఎయిడ్స్‌పై రెండు నెలల పాటు అవగాహన**

**- ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్ భుజంగరావు**



**నిజామాబాద్ వైద్య విభాగం ఆగస్టు 12 (ప్రజా గళం )**ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితం కోసం పాటుపడాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని ఎయిడ్స్ విభాగం ఆధ్వర్యంలో రెండు నెలల పాటు జరిగే అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని కలిగి ఉండాలని అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎయిడ్స్ పై ఐఐఈసీ తీవ్రతరమైన విజ్ఞాన సమాచారం– అవగాహన కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ ప్రమాదకర పరిస్థితిని తెలుసుకునే క్యూఆర్ కోడ్ (దీతీమ్ఝని టతీవవ ఝుజూ)పోస్టర్ ను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశానుసారం హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణలో భాగంగా... ఈ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఎటువంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. జిల్లాలో ఈ కార్యక్రమం రెండు నెలల పాటు కొనసాగుతుందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.రాజశ్రీ మాట్లాడుతూ ఈ కార్యక్రమము బుధవారం నాడు ప్రారంభమై రెండు నెలల పాటు జిల్లాలో కొనసాగుతుందని ఇందులో భాగంగా 200 కళాశాల, పాఠశాల విద్యార్థులకు , 200 ఎంపిక చేసిన గ్రామాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిపై జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత అవగాహన కొరకు బైక్ ర్యాలీని కూడా ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. దేవి నాగేశ్వరి టిబి నియంత్రణ అధికారి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సికందర్ నాయక్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ,హెల్త్ ఎడ్యుకేటర్ గన్ పూర్ వెంకటేష్ , డీపీఎం సుధాకర్,సిపిఓ మోహిజ్ అహ్మద్ , సి ఎస్ ఓ నవీన్ స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య,,డిపిఓ విశాల, హెచ్ఈఓ గోవర్ధన్, నాగరాజు,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ,వివిధ స్వచ్ఛంద సంస్థలు స్నేహ సొసైటీ, వర్దు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, వై ఆర్ జి నుండి సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్ ఆగస్టు 12 ( ప్రజాగళశీప్రతినిధి)**ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయాన్ని, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,జూనియర్ కళాశాలలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం సందర్శించారు. పాఠశాలల పరిసరాలను, కిచెన్, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. కేజీబీవీ పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. సువిశాలమైన ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అన్ని వసతులతోకూడిన క్రీడా మైదానంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి, మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, పాఠశాలల ప్రవేశ మార్గంలో ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేజీబీవీ లో బాలికల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఇతర విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించే విషయమై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడతానని అన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న ప్రహారీ గోడ నిర్మాణం పనుల నాణ్యతను పరిశీలించారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా గల అన్ని కేజీబీవీలలో ఆర్.ఓ ప్లాంట్లు, సోలార్ హీటర్లు వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో వరి ధాన్యం, ఇతర కూరగాయలను సాగు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను అభినందించారు. బాలికల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ లను ను సందర్శించి, విద్యార్థినులకు ఆంగ్లం సబ్జెక్ట్ లో పాఠాలు బోధించారు. పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దత్తాత్రి, ఎంఈఓ గాలప్ప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ,రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించిన కలెక్టర్ భవేష్ మిశ్రా...

**- విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్.....- విద్యా బోధన తీరు,సౌకర్యాలను విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు......**








**ఎడపల్లి,ఆగస్టు 12: (ప్రజా గళం)**ఎడపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయాన్ని,తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాలలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలల పరిసరాలను,కిచెన్,స్టోర్ రూమ్,తరగతి గదులను పరిశీలించారు.కేజీబీవీ పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని,వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు.సువిశాలమై న ఖాళీ స్థలం అందుబాటులో ఉన్నందున అన్ని వస తులతో కూడిన క్రీడా మైదానంగా తీర్చిదిద్దాలని అధికా రులను ఆదేశించారు.మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసి,మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టి క ఆహారాన్ని అందించాలని,పాఠశాలల ప్రవేశ మార్గం లో ప్రధాన ద్వారం వద్ద అందరికీ కనిపించేలా మెనూ బోర్డును ప్రదర్శించాలని నిర్వాహకులను ఆదేశించారు. కేజీబీవీలో బాలికల సంఖ్య తక్కువగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్,ఇతర విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించే విషయమై సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారు లతో మాట్లాడతానని అన్నారు. పాఠశాలలో కొనసాగు తున్న ప్రహారీ గోడ నిర్మాణం పనుల నాణ్యతను పరిశీ లించారు.ఆర్.ఓ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉండ డాన్ని గమనించిన కలెక్టర్,జిల్లా వ్యాప్తంగా గల అన్ని కేజీబీవీలలో ఆర్.ఓ ప్లాంట్లు,సోలార్ హీటర్లు వినియో గంలోకి తెచ్చేందుకు మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు.రెసిడెన్షియల్ కళాశాల ఆవరణలో వరి ధాన్యం,ఇతర కూరగాయలను సాగు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ నిర్వాహకులను అభినందించారు.బాలికల ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ లను సందర్శించి,విద్యార్థినులకు ఆంగ్లం సబ్జెక్ట్ లో పాఠాలు బోధించారు.పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థినులకు ప్రేరణ కల్పించా రు.కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ దత్తాద్రి,ఎంపిడివో శంకర్,ఎంఈఓ గాలప్ప,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ దీపిక, రెసిడెన్షియల్ స్కూల్ సహాయ ప్రిన్సిపాల్ సురేఖ, సర్పంచ్ కందగట్ల రాంచందర్ తదితరులు ఉన్నారు.

# హర్ ఘర్ తిరంగా-దేశభక్తి ప్రతి ఇంటా తిరంగా...

**- మన ఇంటిపై ఎగిరే తిరంగా...మన దేశంపై ఉన్న గర్వానికి ప్రతీక....బోధన్ మండల బిజెపి ఆధ్వర్యంలో కల్దుర్కిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ....**





**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 12: (ప్రజా గళం)**హర్ ఘర్ తిరంగా–దేశభక్తి ప్రతి ఇంటా తిరంగా,మన జాతీయ గౌరవానికి ప్రతీక,మన దేశ ఐక్యతకు చిహ్నం. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి,ప్రతి హృదయంలో దేశభక్తి నిండాలి" అని,ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ పిలుపుతో బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ బోధన్ మండల బిజెపి అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో కల్దుర్కి గ్రామ ఉప సర్పంచ్ జ్యోతి శంకర్, వార్డ్ సభ్యులు అశోక్, హన్మాండ్లు ,రమేష్,రాజు,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మనోహర్,జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, లక్ష్మారెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు నేలం శ్రీనివాస్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్,బీజేపీ సీనియ ర్ నాయకులు లచ్చప్ప రాజన్న,బాబురావు,అశోక్, పవన్,సంతోష్,బూత్ అధ్యక్షులు శివ,బీజేపీ సీనియ ర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు,పిల్లలు,తదితరు లు పాల్గొన్నారు.

# వృద్ధులు,బీడీ కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి.....

**- బిజెపి నాయకులు డిమాండ్....ఎంపిడివో శంకర్ కు వినతిపత్రం అందజేత....**



**ఎడపల్లి,ఆగస్టు 12:(ప్రజా గళం)**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభు త్వం విస్మరించి,అర్హులైన వృద్ధులు,బీడీ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయకపోవడం అన్యాయమని బిజెపి నాయకులు అన్నారు.బుధవారం ఎడపల్లి గ్రామ సర్పంచ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రాంచంద ర్ ఆధ్వర్యంలో,బీజేపీ మండల అధ్యక్షుడు కోలా ఇంద్ర కరణ్,జిల్లా మీడియా ఇంచార్జ్ కూరెళ్ల శ్రీధర్,తదితర నాయకులు ఎడపల్లి మండల అభివృద్ధి అధికారి శంకర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశా రు.పింఛన్లపై ఆధారపడుతున్న వృద్ధులు,బీడీ కార్మికు లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎలాంటి జాప్యం లేకుండా,కటప్ డేట్ లేకుండాపింఛన్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, నయాబాది జై హనుమాన్ ఆలయ అధ్యక్షుడు మీసాల రాఘవేందం ్,కంటెడి గంగాధర్,కంజరి ప్రదీప్ కుమార్, ద్యాకం సాయిరెడ్డి,కంజరి అభినవ్,బర్దిపూర్ విట్టల్, కట్కాం శంకర్,అనిరుద్ గౌడ్,రాఘవేందర్,మార సాయి తేజ, తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో జాతీయ పతాకాల పంపిణీ

**- ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని అర్బన్ ఎమ్మెల్యే పిలుపు**



**నిజామాబాద్ సిటీ ఆగస్టు 12 (ప్రజాగళం )**దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాలను తమ ఇంటిపై ఆవిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గాంధీ చౌక్ లో బుధవారం త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత స్వాతంత్రానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాతీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 2022లో హారిక తిరంగా ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి ప్రజల్లో దేశభక్తి జాతీయ జెండాపై వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. 2022 ఆగస్టు 3న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో ఎర్రకోట నుంచి ఇండియా గేట్ వరకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ని నిర్వహించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, ఎర్రం సుధీర్, బంటు రాము, బంటు ప్రీతి, శ్యామల, మల్కాయి మహేందర్, సునీత రాజు, బొబ్బిలి సువర్ణ వేణు, వైష్ణవి సుధా, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, జ్యోతి మురళి, మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం కోసం బోధన్ మున్సిపాలి టీ ఆధ్వర్యంలో బోధన్ జిల్లా ఆసుపత్రికి 20 మొక్కలు అందజేత....



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 12: (ప్రజా గళం)**బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణను పచ్చదనంతో,ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిది ద్దే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 20 మొక్కల ను ఆస్పత్రికి తరలించారు.డాక్టర్.ప్రవీణ్ ఈ మొక్కల ను ఆస్పత్రి ఆవరణకు తీసుకువచ్చారు.ఆస్పత్రి ప్రాంగ ణంలో మొక్కలు నాటడం ద్వారా రోగులు,వారి సహా యకులు,వైద్య సిబ్బందికి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.మొక్కలు పెరిగిన తర్వాత ఆస్పత్రి పరిసరాల్లో నీడ,స్వచ్ఛమైన గాలి అందడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుం దని పేర్కొన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,ప్రతి మొక్కను కాపాడే బాధ్యతను సంబంధిత సిబ్బంది తీసుకోవాలని సూచించారు.పచ్చదనం పెంపొందించడంలో మున్సిపా లిటీ చేపట్టిన ఈ చర్య అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటైజర్ సూపర్ వైజర్ లు వాచ్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు,బీడీ కార్మికులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలి.....

**- బిజెపి నాయకులు డిమాండ్....ఎంపిడివో శంకర్ కు వినతిపత్రం అందజేత....**



**ఎడపల్లి,ఆగస్టు 12:(ప్రజా గళం)**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభు త్వం విస్మరించి,అర్హులైన వృద్ధులు,బీడీ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయకపోవడం అన్యాయమని బిజెపి నాయకులు అన్నారు.బుధవారం ఎడపల్లి గ్రామ సర్పంచ్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కందగట్ల రాంచంద ర్ ఆధ్వర్యంలో,బీజేపీ మండల అధ్యక్షుడు కోలా ఇంద్ర కరణ్,జిల్లా మీడియా ఇంచార్జ్ కూరెళ్ల శ్రీధర్,తదితర నాయకులు ఎడపల్లి మండల అభివృద్ధి అధికారి శంకర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశా రు.పింఛన్లపై ఆధారపడుతున్న వృద్ధులు,బీడీ కార్మికు లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎలాంటి జాప్యం లేకుండా,కటప్ డేట్ లేకుండాపింఛన్లు మంజూరు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, నయాబాది జై హనుమాన్ ఆలయ అధ్యక్షుడు మీసాల రాఘవేందం ్,కంటెడి గంగాధర్,కంజరి ప్రదీప్ కుమార్, ద్యాకం సాయిరెడ్డి,కంజరి అభినవ్,బర్దిపూర్ విట్టల్, కట్కాం శంకర్,అనిరుద్ గౌడ్,రాఘవేందర్,మార సాయి తేజ, తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో జాతీయ పతాకాల పంపిణీ

**- ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని అర్బన్ ఎమ్మెల్యే పిలుపు**



**నిజామాబాద్ సిటీ ఆగస్టు 12 (ప్రజాగళం )**దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ త్రివర్ణ పతాకాలను తమ ఇంటిపై ఆవిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గాంధీ చౌక్ లో బుధవారం త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత స్వాతంత్రానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆజాతీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 2022లో హారిక తిరంగా ప్రారంభించారన్నారు. ప్రతి ఇంటిపై జెండా ఎగరవేసి ప్రజల్లో దేశభక్తి జాతీయ జెండాపై వ్యక్తిగత అనుబంధాన్ని పెంచడం దీని ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. 2022 ఆగస్టు 3న అప్పటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఢిల్లీలో ఎర్రకోట నుంచి ఇండియా గేట్ వరకు హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ని నిర్వహించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, ఎర్రం సుధీర్, బంటు రాము, బంటు ప్రీతి, శ్యామల, మల్కాయి మహేందర్, సునీత రాజు, బొబ్బిలి సువర్ణ వేణు, వైష్ణవి సుధా, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, జ్యోతి మురళి, మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# రెంజల్ గ్రామంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా



**నిజామాబాద్ సిటీ ఆగస్టు 12 (ప్రజాగళశీ)** రెంజల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రను రెంజల్ గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి, ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్స్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి లలిత బుజ్జి మాట్లాడుతూ, హర్ ఘర్ తిరంగాతో ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందుతుందని ఆమె అన్నారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకోవాలని సర్పంచ్ తిరుపతి లలిత పిలుపునిచ్చారు. ఈ యాత్ర సందర్భంగా జాతీయ జెండా ప్రాముఖ్యతను వివరించారు.

# బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్ర ణకై పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సమీక్ష సమావే శం....

**- డ్రగ్స్,సైబర్ నేరాల నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు....రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి... ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి...పాత నేరస్థులపై నిఘా పటిష్టం చేయాలి**

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరమంగా దాడు లు,అవసరమైతే పి.డి యాక్ట్ నమోదు....పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడి....**

**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 12:(ప్రజా గళం)**నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య బుధవారం కోటగిరి పోలీస్ స్టేషన్ లో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బోధన్ డివిజన్ ఏ.సీ.పీ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.హెచ్.ఓ లు, ఎస్ఐ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ..రాష్ట్ర డిజిపి ఆదేశాలమేరకు డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని, అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని,ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించా లని తెలిపారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారా లు,రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన వివి ధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య,హత్యాయత్నం,చోరీలు,మహిళల పై నేరాలు,సైబర్ మోసాలు,డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణా,పేకాట,మట్కా,గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాల ని అధికారులను ఆదేశించారు.అలాగే నేరస్తుల కదలి కలపై నిరంతర నిఘా ఉంచాలని,రౌడీషీటర్లు,పాత నేరస్తులు,బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్య వేక్షణ కొనసాగించాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేష న్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపే తం చేసి,అనుమానాస్పద వ్యక్తులు అలాగే వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, "షీ టీమ్స్",ఈగల్ టీమ్స్,చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.విద్యాసంస్థలు,బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు అట్లాగే జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.అలాగే పేకాట, గుట్కా,ఇసుక,ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ల లో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిం చాలని సూచించారు.రిసెప్షన్ నిర్వహణ,రికార్డుల నిర్వ హణ,స్టేషన్ పరిశుభ్రత,సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి,నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సిపి సూచించారు.శాంతిభద్రతల పరిరక్ష ణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని,ప్రజల విశ్వా సాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతా యుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించా రు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి,సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం,రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగిం చే విధముగా చూడాలని అన్నారు.రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమ న్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,త్రిబుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని తెలిపారు.డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలి.రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టం గా నిర్వహిం చాలని,వాహనాల తనిఖీలు 24/7 తనిఖీ లు చేయాలని,వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.ఈ కార్యక్ర మం బోధన్ ఏ.సి.పి పి.శ్రీనివాస్,సి.సి.ఆర్.బి.ఎ.సి.పి గురునాయుడు,సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,సీ.ఐ లు,ఎస్ హెచ్ ఓ లు,ఎస్ఐ,ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.







# శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

**- సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి -డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి - బోధన్ సమీక్ష సమావేశంలో సీపీ సాయి చైతన్య**

**నిజామాబాద్ క్రైమ్ ఆగస్టు 12 (ప్రజాగళం )**శాంతి భద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని సహించబోమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు.ఈ మేరకు బోధన్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ పై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ,రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. మహిళల భద్రతపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.నిజామాబాద్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. పేకాట , గుట్కా , ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం



, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే, స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలన్నారు.రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. సీ.ఐ లు, ఎస్హెచ్ఓలు, ఎస్సై , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, సీసీఆర్బి ఏసీపీ గురునాయుడు,సీసీఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సహకారంతో రిజిస్టార్ కార్యాలయాలకు మహర్దశ

హైదరాబాద్,: తెలంగాణలో రెవెన్యూ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. ఔటర్‌రింగ్ రోడ్డు పరిధిలో 39సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11క్లస్టర్లుగా విభజించి, అత్యాధునిక సౌకర్యాలతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లకు మినీ మ్యారేజ్ హాల్, గర్భిణీలకు ఫీడింగ్ రూమ్స్, పిల్లలకు క్రెచ్ వంటి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోనూ ఇలాంటి భవనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో స్వార్థపూరిత నిర్ణయాల వల్లచిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంస్కరిస్తున్నామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్ట ర్లుగా విభజించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ప్రైవేటు నిర్మాణ సంస్థల సహకారంతో వీటిని అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నామన్నారు.

సుమారు 3నుంచి 5ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే ఈకార్యాల యాల్లో కేవలం రిజిస్ట్రేషన్లే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అనేక ప్రత్యేక వసతులను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ సమీకృత భవనాల్లో కేవలం ఆఫీసులే కాకుండా సామాజిక అవసరాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు పొంగులేటి వివరించారు.

# తెలంగాణలో వ్యవసాయం భేష్..



హైదరాబాద్:ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో తెలంగాణ వ్యవసాయ రంగం సాధించిన ప్రగతి ప్రత్యేక గుర్తింపు పొందింది. 2014 నుంచి 2023 మధ్యలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు భూమి విస్తీర్ణం.. ప్రస్తుతం 2.21 కోట్ల ఎకరాలకు చేరుకోవడం గమనార్హం. కేవలం తొమ్మిదేళ్లలోనే దాదాపు కోటి ఎకరాల అదనపు భూమి సాగులోకి రావడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ నీటి పారుదల ప్రాజెక్టులు ప్రధాన కారణంగా నిలిచాయి. ముఖ్యంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం మరియు మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలు భూగర్భ జలమట్టాన్ని పెంచి, బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చాయి.పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా ఆర్థిక సర్వే నివేదికలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి సంబంధించి ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకివచ్చాయి. గత తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో సాగు యోగ్యమైన భూమి విస్తీర్ణం ఊహించని రీతిలో పెరగడం విశేషం. సాగు విస్తీర్ణం పెరగడమే కాకుండా.. రాష్ట్ర జీడీపీలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తున్నట్లు సర్వే స్పష్టం చేసింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో అంటే.. 2014 నుంచి 2023మధ్య వరకు రాష్ట్రంలో సాగు యోగ్యమైన భూమి విస్తీర్ణం కేవలం 1.31 కోట్ల ఎకరాలుగా ఉండేది. ప్రస్తుతం ఏకంగా 2.21 కోట్ల ఎకరాలకు చేరుకుందని సర్వేలో పేర్కొన్నారు. అంటే దాదాపు ఒక కోటి ఎకరాల అదనపు భూమి కొత్తగా సాగులోకి వచ్చింది. ఇది దేశంలోని మరే రాష్ట్రంలోనూ లేని విధంగా నమోదైన అతిపెద్ద వృద్ధిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. సాగు విస్తీర్ణం ఇంతలా పెరగడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బహుళార్ధసాధక ప్రాజెక్టులు,జలవనరుల నిర్వహణ ప్రధాన కారణాలుగా ఆర్థిక సర్వే పేర్కొంది.అందులో ఒకటి మిషన్ కాకతీయ.. గ్రామాల్లోని చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలమట్టం భారీగా పెరిగింది. దీనివల్ల బావులు, బోర్ల కింద సాగు పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా పేరుగాంచిన కాళేశ్వరం ద్వారా గతంలో ఎడారిగా ఉన్న ప్రాంతాలకు కూడా సాగునీరు అందింది. వీటితో పాటు.. చెక్ డ్యామ్‌ల నిర్మాణం , కాలువల ఆధునీకరణ ద్వారాచిట్టచివరి భూములకు కూడా నీరు చేరుతోంది. వీటి ఫలితమే.. సాగు భూమి విస్తీర్ణం అధికంగాపెరిగింది.

ఇటీవల ప్రవేశపెట్టిన భూ భారతి ద్వారా.. భూ రికార్డుల ప్రక్షాళన, రెవెన్యూ , రిజిస్ట్రేషన్ విభాగాల ఏకీకరణ వల్ల భూ యజమానులకు స్పష్టత వచ్చింది. ఇది రైతులు తమ భూములను మరింత సమర్థవంతంగా సాగు చేసుకునేలా ప్రోత్సహించింది.వ్యవసాయంతో పాటు తయారీ రంగంలో తెలంగాణ 5 శాతం వాటాను నమోదు చేసింది. ఇక ఐటీ, ఫైనాన్స్ సర్వీసులలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడులతో కలిసి తెలంగాణ దేశంలో 40 శాతం వాటాను కలిగి ఉంది. ఏఐ స్టార్టప్‌లలో తెలంగాణ 7 శాతం వాటాతో దూసుకుపోతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో హైదరాబాద్ నాలుగో స్థానంలో నిలిచింది. 2035 నాటికి హైదరాబాద్ జీడీపీ 201.1 బిలియన్ డాలర్లకు చేరుతుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. మున్సిపల్ బాండ్ల జారీలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో నిలవడం గమనార్హం. సాగు విస్తీర్ణం పెరుగుదల కేవలం ఆహార భద్రతనే కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోందని నివేదిక పేర్కొంది.

# ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి...

**- బీజేవైఎం బోధన్ పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్ డిమాండ్...**







**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 12: (ప్రజా గళం)**"ఫీజుల బకాయి,బీజేపీ లడాయి"కార్యక్రమంలో భాగం గా బోధన్ నియోజకవర్గ బీజేవైఎం, బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉషోదయ డిగ్రీ కళాశాలలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేవైఎం బోధన్ పట్ట ణ అధ్యక్షుడు ఎనుగంటి గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.15 వేల కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడ వద్దని హెచ్చరించారు.ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతున్న కళాశాల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేస్తూ రాజకీయాలు చేయడం సరికాదన్నారు.విద్యార్థులు,యువత సమస్యలను పట్టించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి విజయ్ కృష్ణ, ఇందూర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్, డింపుల్,రెంజల్ మండల అధ్యక్షుడు అజయ్,ఎడపల్లి మండల అధ్యక్షుడు సాయి,కిరణ్,రాజు,శ్రీకాంత్, భాస్కర్, వెంకట్,ఆకాష్, అరుణ్,బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం కోసం బోధన్ మున్సిపాలి టీ ఆధ్వర్యంలో బోధన్ జిల్లా ఆసుపత్రికి 20 మొక్కలు అందజేత....



**బోధన్ ప్రతినిధి,ఆగస్టు 12:(ప్రజా గళం)**బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణను పచ్చదనంతో,ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిది ద్దే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 20 మొక్కల ను ఆస్పత్రికి తరలించారు.డాక్టర్.ప్రవీణ్ ఈ మొక్కల ను ఆస్పత్రి ఆవరణకు తీసుకువచ్చారు.ఆస్పత్రి ప్రాంగ ణంలో మొక్కలు నాటడం ద్వారా రోగులు,వారి సహా యకులు,వైద్య సిబ్బందికి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.మొక్కలు పెరిగిన తర్వాత ఆస్పత్రి పరిసరాల్లో నీడ,స్వచ్ఛమైన గాలి అందడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుం దని పేర్కొన్నారు.మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,ప్రతి మొక్కను కాపాడే బాధ్యతను సంబంధిత సిబ్బంది తీసుకోవాలని సూచించారు.పచ్చదనం పెంపొందించడంలో మున్సిపా లిటీ చేపట్టిన ఈ చర్య అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శానిటైజర్ సూపర్ వైజర్ లు వాచ్ మెన్ లు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిచెట్టు ఊడల కింద 900 ఏండ్ల నాటి శివాలయం

చెన్నై,:మర్రి చెట్టు ఊడల కింద కప్పేసి ఉన్న చోళుల కాలం నాటి 900 ఏండ్ల పురాతన శివాలయం తమిళనాడులో బయటపడింది. కృష్ణగిరి జిల్లా హొసూర్ సమీపంలోని బెగిలి గ్రామంలో దీనిని గుర్తించారు. చరిత్ర పరిశోధన సంస్థలు, కృష్ణగిరి మ్యూజియం సహకారంతో స్థానిక ఉపాధ్యాయురాలు జయలక్ష్మి,పురావస్తు పరిశోధకులు ఈఅలయాన్ని కనిపెట్టారు. కొండ దిగువన ఒక మర్రిచెట్టు ఉంది. 200 ఏండ్ల నాటి ఆ మర్రిచెట్టు ఊడలు పూర్తిగా విస్తరించి ఈ ఆలయాన్ని పూర్తిగా కప్పేశాయి. దీంతో అక్కడ ఒక ఆలయం ఉన్న విషయాన్ని కొన్ని తరాలుగా స్థానికులే ఎప్పుడూ గుర్తించలేక పోయారు. వ్యవహారికంగా దీనిని పాండవ గుడిగా పిలిచినప్పటికీ ఈ ఆలయం బయటపడే వరకు అక్కడ గుడి ఉన్న సంగతి ఎవరికీ తెలియదు. 11వ శతాబ్దం నాటి ఈ ఆలయం కులోత్తుంగ చోళుడి ( క్రీ.శ 1070-1122) నాటిదని పురావస్తు శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com